# మానవత్వం పరిమళించింది

**-యం.వెంకటేశ్వరరావు**

"సార్! భాస్కర్‌గారొచ్చారు... పంపమంటారా?" అటెండర్ వచ్చి చెప్పగానే-

"పంపు" అన్నాడు డాక్టర్ వంశీ.

"గుడీవెనింగ్ సార్! మా మృదులకి జెఎన్‌టియులో కంప్యూటర్స్‌లో సీటొచ్చింది" అని స్వీట్ బాక్సిచ్చాడు భాస్కర్.

"కంగ్రాట్స్..." అని మృదులకి ఫోన్ చేసి అభినందనలు చెప్పి అటెండర్ని పిలిచి కాఫీ ఆర్డరిచ్చాడు.

కాఫీ తాగుతూ భాస్కర్‌తో కబుర్లు చెబుతుంటే అటెండర్ వచ్చి "సార్ పేషెంటున్నాడు" అన్నాడు.

"పంపించు"

లోపలకు వచ్చిన వ్యక్తిని చూసి భాస్కర్‌కి నవ్వాగలేదు.

సన్నగా పుల్లల్లా వున్న కాళ్లపైకి షార్ట్స్, అందులో ఇన్ చేసిన టీ షర్టు, కాళ్లకి వాకింగ్ షూస్, తలపై తెల్లటి క్యాప్పూ...వస్తూనే ఆపసోపాలు పడుతూ, కాలు కుంటుతూ "అబ్బా... మీ రూంలో ఏసి సూపర్‌గా ఉందండీ బాబూ'' అంటూ కూర్చుని తలమీది టోపీ తీసి అంటించినట్టున్న నాలుగు కేశాల్ని కర్చీఫ్‌తో తుడుచుకుంటుంటే-

"ఏంటి సుబ్బారావుగారూ... కుంటుతున్నారు?'' అడిగాడు వంశీ.

"వాకింగ్‌కు వెళ్లి వస్తుంటే కాలు స్లిప్పయి చీలమండ దగ్గర మడతపడ్డది. నొప్పి చాలా ఎక్కువగా ఉంది'' అంటూ షూ విప్పి చూపాడు.

కాలు పరీక్షించి "ఈ స్ప్రే, పెయిన్ కిల్లర్స్ వాడండి'' అని రాసిచ్చాడు.

డాక్టర్ చెప్పినదానికి సంతృప్తి చెందని సుబ్బారావు-

"ఎందుకైనా మంచిది ఓ ఎక్స్‌రే తీయిస్తే బాగుంటుందేమో'' అన్నాడు తనకీ వైద్య పరిజ్ఞానం ఉందన్నట్లు.

"నా ట్రీట్‌మెంట్‌కి అవసరంలేదు. మీక్కావాలంటే రాసిస్తాను''

"ఎందుకడుగుతున్నానంటే వచ్చేనెలలో నేనూ, మా ఆవిడ అమెరికా వెళ్తున్నాం. మళ్లీ అప్పటికి ఏమైనా ప్రాబ్లం అవుతుందేమోనని...''

"లాస్టియర్ వెళ్లొచ్చానని చెప్పినట్టున్నారు''

"అవును. అప్పుడు సరదాగా అమెరికా చూడడానికి వెళ్లాం. ఇప్పుడు మా అమ్మాయికి కొడుకు పుట్టాడు. మనవడ్ని చూడడానికి వెళ్తున్నాం.''

"రిటైర్డ్ లైఫ్ బాగా ఎంజాయ్ చేస్తున్నారు'' అన్నాడు వంశీ.

"అఫ్‌కోర్స్... అందులో సందేహమేముంది. నాకింకో ఇరవయ్యేళ్లు ఆనందంగా, ఆరోగ్యంగా బ్రతకాలని వుంది'' అనగానే వంశీ, భాస్కర్ మొహమొహాలు చూసుకున్నారు ఆశ్చర్యంగా.

"మా మాటలు మీకు విచిత్రంగా అనిపించవచ్చు. నేను రిటైరై ఐదేళ్లవుతోంది. నాకిప్పుడు అరవై ఐదేళ్లు. అయినా మనసులో మాత్రం ఇరవై ఐదేళ్లలాగే ఫీలవుతాను. అందుకే ఎప్పుడూ నాకంటే చిన్నవాళ్లతో మాట్లాడుతూ నా వయసుని మరచిపోతుంటాను. నా బాల్యం, యవ్వనాల్లో ఈరోజు వున్న వసతులు లేవు. ఒకవేళ ఆ కాలానికి తగ్గట్టుగా ఉన్నా నా ఆర్థిక పరిస్థితి నా అభిరుచులకు అందుబాటులో ఉండేదికాదు. ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్‌లో ఆఫీస్ సూపరింటెండెంట్‌గా రిటైరయ్యాను. కొడుకు కోడలు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు. కూతురికి అమెరికా సంబంధం చేసాను.రిటైర్డ్ లైఫ్ రిలాక్స్‌డ్‌గా గడుపుతున్నాను. ఇవ్వాళ కంప్యూటర్లు, సెల్‌ఫోన్లు, ఇంటర్నెట్, క్లబ్బులు, పబ్బులు ఒక్కటేమిటి... డబ్బుంచే చాలు ప్రపంచమంతా మన ఇంటికొచ్చేస్తుంది. అందుకే ఇవన్నీ అనుభవించడానికి ఇంకో ఇరవైయ్యేళ్లు ఆరోగ్యంగా బ్రతకాలని వుంది. వయసుతోపాటు శరీరానికి బిపి, షుగరూ వచ్చినా మనసులో డోంట్‌వర్రీ అనుకుంటూ కంట్రోల్‌లో ఉంటుంటాను'' అంటూ చెప్పుకుపోతున్న సుబ్బారావుకి మాటలకు అడ్డు పడుతూ చేతిలోవున్న సెల్‌ఫోన్ విచిత్ర శబ్దం చేసింది.

పౌచ్‌లోంచి ఫోన్ బయటకు తీసేసరికి భాస్కర్ ఖంగుతిన్నట్లు చూసాడు.

ముప్పైవేలు ఖరీదు చేసే ఐఫోనది.

రెండు నిముషాల్లో ఫోన్‌లో మాట్లాడాక "మరిక వెళ్లొస్తాను'' అని ఫీజిచ్చి పక్కనున్న సోఫాలో కూర్చుని షూ లేసు కట్టుకుంటుంటే వంశీ బజర్ నొక్కాడు.

వెంటనే లోపలకు వచ్చిన నడివయస్సు వ్యక్తిని చూసి "రండి మాస్టారూ'' అన్నాడు వంశీ.

"డాక్టర్! ఈ లెటర్ చదవండి'' అని ఓ పేపరిచ్చి పక్కన నిలబడి కన్నీళ్లొత్తుకుంటున్నాడా


యన.

వంశీ పేపరు మడత తీసి చూసాడు.

"నేను చచ్చిపోయాక నా కళ్లు, అవయవాలు డొనేట్ చేయండి' అని రాసుంది.

"ముత్యాల్లా ఉండే మీ అబ్బాయి హ్యాండ్ రైటింగ్ ఇప్పుడు ఎల్‌కేజీ పిల్లలు రాసినట్టుంది'' అన్నాడు నిట్టూరుస్తూ.

"వాడి తలరాతే మారిపోతున్నప్పుడు చేతి రాత మారకుండా ఉంటుందా డాక్టర్'' అని




కన్నీళ్లు తుడుచుకున్నాడు.

"మాస్టారూ! కూర్చోండి ముందు" అన్నాడు.


ఆయన కూర్చోగానే "రెండురోజుల నుంచి మీకెలా చెప్పాలో అర్థం కావడంలేదు. మీరు ధైర్యంగా ఉండాలి. మీ అనిల్‌కి గ్లయోబ్లాస్టోమా అనే ఒరకపు మెదడు వాపు వ్యాధి. ఇంత చిన్న వయసులో రావడం బ్యాడ్ లక్" అన్నాడు వంశీ.

మాస్టారి కళ్లనుండి కన్నీళ్లు ధారలుగా కారుతున్నాయి.



## నో...నెవ్వర్!

'ఒంటరి'లో హీరోయిన్‌గా నటించిన భావన వస్త్రధారణలో తాను కొంచెం కటువుగానే వుంటానని చెబుతోంది. 'అవును నిజమే. నిజం చెప్పాలంటే నాకు ఈ మోడరన్ దుస్తులకన్నా చూడచక్కని భారతీయ సాంప్రదాయం ప్రతిబింబించే వస్త్రాలంటేనే ఎక్కువగా ఇష్టపడతాను. ఎబ్బెట్టుగా ఉండే వస్త్రాలను నేను ఎట్టి పరిస్థితుల్లోనూ ధరించను' అని నిర్మొహమాటంగా అంటోంది భావన.




"మెదడులో వుండే ముఖ్య ప్రదేశాల్లో ఈ వ్యాధి ప్రభావం చూపుతుంది. దీనివల్ల క్రమంగా జ్ఞాపకశక్తి కోల్పోవడం, చూపు కోల్పోవడం, తరచూ ఫిట్స్ రావడం జరుగుతుంటాయి. ముందుగా ఎందుకు చెప్తున్నానంటే..."

వంశీ మాటలు పూర్తి చేయకముందే మాస్టారు పెద్దగా ఏడుస్తూ "ఇరవై ఏళ్లకే అల్పాయుష్కుడు కావడానికా డాక్టర్ దేవుడు వాడికంత మేధస్సునిచ్చాడు. చిన్నప్పట్నుంచీ అబ్దుల్‌కలాంలా సైంటిస్టు కావాలని కలలు కనేవాడు. ఆ స్ఫూర్తితోనే ఇంటర్‌లో స్టేట్ ర్యాంక్, ఐఐటీ ఎంట్రెన్స్‌లో ఐదో ర్యాంకు తెచ్చుకుని తనకిష్టమైన బ్రాంచ్ తీసుకుని చెన్నై ఐఐటీలో చదువుతున్నాడు. ఫస్టియర్ పరీక్షలు రాసి ఇంటికొచ్చి పదిరోజులు కూడా కాలేదు. ఇంతలో..." అంటూ మాస్టారు చేతుల్లో మొహం దాచుకుని భోరుమన్నాడు.

ఆయనవైపు భాస్కర్ పరితాపంగా చూస్తుంటే, అక్కడే వున్న సుబ్బారావు ఆశ్చర్యంగా చూస్తున్నాడు.

"మాస్టారూ! మీరు అధైర్యపడకూడదు. ఏ క్షణాన ఏ మిరకిల్ జరుగుతుందో ఎవ్వరం చెప్పలేం. మీకు వ్యాధి లక్షణాలు తెలియాలని చెప్పానంతే..." అని పైకి చెప్పినా ఆ మాటలు మాస్టారి గుండెల్లో రగిలే ఆవేదనని ఓదార్చలేవని వంశీకి తెలుసు.

"వేరే ఎక్కడికైనా తీసుకెళ్లమంటారా?"

"ఎక్కడకు తీసుకువెళ్లినా ఏం చేయగలరు మీరు ? సర్జరీ ఒక్కటే ఏకైక మార్గం. అంతేకాదు... లక్షల్లో ఖర్చవుతుంది. అందుకు మీ ఆర్థిక పరిస్థితి..."

"అలా అనకండి డాక్టర్. నా కళ్లముందే వాడలా జీవన్మరణ పోరాటం చేస్తుంటే చూస్తూ ఎలా బ్రతకమంటారు?"

"పన్నెండు నుండి పదిహేనులక్షలవరకు అవుతుంది" అని వంశీ చెప్పగానే మాస్టారి మొహం పాలిపోయింది.

తల పట్టుకుని "వందలకీ, వేలకీ అల్లాడే మేము లక్షల్లో ఎక్కడ్నుంచి తీసుకురాగలం డాక్టర్" అన్నాడు హృదయ విదారకంగా.

"దిగులు పడకండి. నిమ్స్‌లో నా బ్యాచ్‌మేట్ సర్జన్ ఉన్నాడు. బ్రెయిన్ సర్జరీలో ఎక్స్‌పర్ట్. అతనితో మాట్లాడి చెప్తాను"

"అంతలో "సార్... పేషెంటున్నాడు" అని అటెండర్ చెప్పడంతో-

"నేను తరువాత కలుస్తాను" అని మాస్టారు కళ్లు తుడుచుకుంటూ వెళ్లారు.

వెంటనే సుబ్బారావు లేచి "నేనూ వెళ్తాను డాక్టర్. రేపు ఎక్స్‌రే తెస్తాను" అంటూ వెళ్లిపోయాడు.

అప్పటివరకూ మౌనంగా కూర్చున్న భాస్కర్ ఓ సుదీర్ఘ నిట్టూర్పు తరువాత "ఆ అబ్బాయికి సర్జరీ చేస్తే...' అన్నాడు వంశీతో.

"ఛాన్సెస్ ఫిఫ్టీ...ఫిఫ్టీ. కానీ చాలా దేశాల్లో సర్జరీ తరువాత తగ్గి నార్మల్ అయినవాళ్లూ ఉన్నారు."

"పాపం మాస్టారి వేదన హృదయ విదారకంగా ఉంది."

"అవును. శంకరం మాస్టారు ఎలిమెంటరీ స్కూల్ టీచర్. చాలాకాలంగా తెల్సు. ఇద్దరమ్మాయిల తరువాత ఈ అబ్బాయి. మహా ఇంటెలిజెంట్" అని వంశీ చెబుతుంటే భాస్కర్ సెల్ మ్రోగింది.

"మా మామగారు వచ్చారుట. నేను బయల్దేరతాను. నువ్వడిగిన బుక్స్ రేపు తెస్తాను" అని వెళ్లిపోయాడు.

భాస్కర్, వంశీ ఎల్‌కేజీ నుండి ఇంటర్మీడియెట్ వరకూ క్లాస్‌మేట్స్.

భాస్కర్ ఇంజనీరింగ్ చదివి రైల్వేలో ఉద్యోగం చేస్తుంటే వంశీ డాక్టర య్యాడు.

ఇద్దరూ హైదరాబాద్‌లోనే ఉండడంవల్ల తరచూ ఇలా కలుస్తూ కబుర్లు చెప్పుకుంటారు.

★★★

కుంటుతూ ఇంట్లోకొచ్చిన సుబ్బారావును చూసి భార్య గాభరాగా "ఏమైంది కాలు...కుంటుతున్నారు?'' అంది.

చెప్పాడు.

"ఫ్రాక్చరేమైనా ఉందేమో?'' అంది సందేహంగా.

"డాక్టర్ దగ్గర చూపించే వచ్చాను. లేదన్నాడు''

కాసేపు రిలాక్సయ్యాక స్నానం చేసొచ్చిన సుబ్బారావు భోజనం వడ్డిస్తున్న భార్యతో "వాళ్లిద్దర్నీ రానీ'' అన్నాడు.

"లేటవుతుందట... కోడలు ఫోన్ చేసింది.''

ఇద్దరూ భోజనం చేసాక భార్య టీవీ చూస్తుంటే సుబ్బారావు బాల్కనీలో కూర్చున్నాడు.

మనసెందుకో చిరాగ్గా ఉంది. ఆలోచనలు ఆస్పత్రి చుట్టూ తిరుగుతున్నాయి. వెనక్కి వాలి కళ్లు మూసుకున్నాడు. ఆలోచనలు మూడు గంటలు వెనక్కు రివైండయ్యాయి.

★★★

తన టూ వీలర్ కేస్ డాక్టర్ టేబుల్ మీద వుంచి మర్చిపోయిన సంగతి, క్లినిక్ నుండి బయటకొచ్చాగ్గానీ గుర్తుకురాలేదు.

వెనక్కొచ్చి డాక్టర్ గదిలోకి వెళ్లబోయిన సుబ్బారావుకి లోపల్నుంచి వినిపిస్తున్న సంభాషణ తనని గురించేనని గ్రహించి ఒక్కక్షణం తలుపు దగ్గర ఆగిపోయాడు.

"విన్నావుగా... అరవై ఏళ్ల ముసలి సుబ్బారావుకి ఇంకా ఇరవేయ్యేళ్లు బ్రతికి ఇంకా ఏదో అనుభవించాలన్న తపన, అరవై ఏళ్లు బ్రతికి ఎంతో సాధించాల్సిన ఇరవయ్యేళ్ల మేధావికి యవ్వనంలోనే మరణ పోరాటం...విచిత్రంగా లేదూ'' అంటున్నాడు వంశీ.

"సుబ్బారావు సౌండ్ పార్టీలా కనిపిస్తున్నాడు. ఆయన దగ్గరున్న ఫోనే ముప్పయి వేలు వుంటుంది. అదీగాక మాటిమాటికీ అమెరికా అంటున్నాడు''

"అంత సీనేంలేదు. ఇవన్నీ ఈమధ్యన వచ్చినవే. ఇటీవల మధ్య తరగతి పిల్లల సంపాదనలో తల్లిదండ్రులు నడమంత్రపు సంబరాల కేసుల్లో ఈయనొకడు'' అంటూ సుబ్బారావు గురించి చెప్తుంటే వింటున్న సుబ్బారావుకి తల కొట్టేసినట్టయింది.


అవే మాటలు ఇప్పుడు ఓవైపు చెవుల్లో మారుమ్రోగుతుంటే మరో వైపు వారంరోజులుగా ఇంట్లో కొడుక్కి తనకీ నడుస్తున్న కోల్డ్‌వార్‌కి ముగింపుగా ఉదయం కోడలు అనేళ్లిన మాటలు మనసును కెలుకుతున్నాయి.

ప్రొద్దున కొడుక్కి, తనకీ జరుగుతున్న వాగ్వివాదంలో కోడలు కల్పించుకుని భర్తతో-

"అరవయ్యేళ్లు దాటాక కూడా ఇంటి సాధక బాధకాలు అర్థం చేసుకోకుండా అమెరికా వెళ్లాల్సిందేనని ఆయన మొండిగా వాదిస్తుంటే... మీ కంఠశోషంతా వృధా. అనవసరపు రభస ఆపి రండి. ఇవ్వాళ ఫ్లైట్ టిక్కెట్స్ తెచ్చిద్దాం'' అనేసరికి...

"ఇదిగో అమ్మాయ్! వాడేం మమ్మల్ని ఊర్కెనే చూడడంలేదు. కని, పెంచి పెద్ద చేసి చదువులు చెప్పించింది, కానీ కట్నం లేకుండా వాడ్ని నీకిచ్చి పెళ్లి చేసింది ఎందుకనుకున్నావు... అవసానంలో అడ్డుపడ్తారనే'' అన్నాడు సుబ్బారావు కోపంతో ఊగిపోతూ.


"మీ తాపత్రయం చూస్తుంటే మీకు అవసానం రావడానికి ఇంకో అరవై ఏళ్లు పట్టేట్టుంది'' అని భర్తవైపు తిరిగి "మీరు బయల్దేరండి... ఆఫీ



## జెయింట్ తాబేళ్ళు

స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్ జూలో 70 ఏళ్ల నిగ్రిటా అనే జెయింట్ తాబేలుకి ఇటీవల ఒక పిల్ల పుట్టింది. తల్లి రక్షణలో తిరుగుతున్న ఆ చిన్న తాబేలు పిల్ల అందర్నీ ఆకర్షిస్తోంది. ఈ జాతి తాబేళ్లు వంద ఏళ్లకుపైనే బ్రతకగలవట. 250 కిలోల బరువుదాకా ఎదగగలవు. పసిఫిక్ మహాసముద్రపు దీవులలో ఇలాంటి తాబేళ్లు లక్షకు పైగా ఉన్నాయని ఒక అంచనా.


-తటవర్తి



సుకు టైమవుతోంది'' అంది విసుగ్గా.

"గుడ్డొచ్చి పిల్లనెక్కిరించిందని.. నాలుగు డబ్బులు సంపాదిస్తున్నానని మిడిసిపడుతూ నడమంత్రంగా మాట్లాడకు. అయినా మీ ముష్టి డబ్బు నాకు అక్కర్లేదు. ఊళ్లో ఉన్న స్థలం అమ్మి వెళ్తాం'' ఆవేశంగా అనేసరికి-


"అది మీ ఇష్టం నాన్నా. పోయిన సంవత్సరం అక్కయ్య దగ్గరకు అమెరికా వెళ్లి చూసొస్తాం అంటే ఇద్దర్నీ పంపాం. సంవత్సరం తిరక్కుండానే ఇప్పుడు మనవడ్ని చూడడానికి మళ్లీ అమెరికా వెళ్తామంటే లక్షలు ఎక్కడ్నించి తేవాలి? ముప్పై ఆరేళ్లు ఉద్యోగం చేసారు. చిన్న ఇంటి స్థలం ఏర్పరచలేకపోయారు. మేం ఇద్దరం ఉద్యోగాలు చేస్తున్నాం కదా అని అందరం కలసి ఉండడానికి ట్రిబుల్ బెడ్రూం ఫ్లాట్ కొనుక్కున్నాం. నా జీతం ఇంటి లోన్‌కి పోతుంటే తన జీతం ఇల్లు గడవడానికి సరిపోతుంది. ఇవికాక కారు, రెండు బైకులు అదనంగా మీ ఆడంబరాలు. ఒక్క నిముషం ఆలోచించండి. మీకొచ్చే పెన్షన్‌కీ, మీరు పెట్టే ఖర్చులకీ పొంతన ఉంటుందేమో! ఇద్దరం రోజుకి పన్నెండు గంటలు కష్టపడుతుంటే మీకు అర్థం కావడంలేదు. డబ్బు విలువ తెల్సుకోకుండా ఇలా హంగులకీ, ఆర్భాటాలకీ లక్షలు తగలేసే బదులు ఏవైనా ఉపయోగపడే పనులు చేయండి. జీవితానికి సార్థకత, వృద్ధాప్యంలో సంతృప్తి మిగులుతాయి'' అని వేగంగా వెళ్లిపోయిన కొడుకువైపు అసహనంగా చూసిన సుబ్బారావులోని అభిజాత్యం ఆకాశంవైపు చూసిందా క్షణాన.



## క్లాడియా శిల్ప ప్రదర్శన

కొలంబియా దేశ శిల్పి క్లాడియాహాకిమ్ రింగులు, నట్లు, బోల్ట్స్, స్ప్రింగ్స్, మెటాలిక్ షీట్లు, స్టీలు మెష్‌లు లాంటి లోహ సామాన్లతో అనేక రకాల జామెట్రిక్ ఆకారాలను రూపొందిస్తుంటుంది. వాటిని చూసిన వాళ్లు ఎంత ఉత్తేజితులవుతారంటే వేటితో వాటిని ఆమె తయారు చేసిందో ఎలా చేసిందో ఊహించుకోవడమే కష్టం. అనేక సంవత్సరాలుగా అనేక దేశాల్లో ఆమె తన శిల్ప ప్రదర్శనని నిర్వహిస్తోంది. భారతదేశంతో ఆ దేశానికి కలిగిన దౌత్య సంబంధాలతో 50వ ఏట అడుగిడిన సందర్భంగా ఇటీవల ఢిల్లీలోని నేషనల్ ఆర్ట్ గ్యాలరీలో ఆమె తన శిల్ప ప్రదర్శనని ఏర్పాటు చేసి సందర్శకుల్ని ముగ్ధుల్ని చేసింది.

-తటవర్తి




★★★

ఇప్పుడు వెనక్కి తిరిగి ఆలోచిస్తున్న సుబ్బారావుకి ఇన్నేళ్లూ తనేం చేసిందీ, ఇప్పుడు చేస్తున్నదీ కళ్లముందు కదుల్తుంటే కొడుకూ, కోడలూ అడిగి వెళ్లిన ప్రశ్నలకి తన దగ్గర జవాబులు దొరకడంలేదు. అనుభవించడానికి హద్దులెక్కడున్నాయి?

ఈ రోజుకి రేపు కొత్త. ఆలోచిస్తున్నకొద్దీ సుబ్బారావు అంతరంగంలో అవగాహన నిద్ర లేచి అవసరమైనప్పుడు గుడ్డు పిల్లను వెక్కిరించడంలో తప్పులేదని నొక్కి చెప్తున్నట్లు అనిపించింది.

సుబ్బారావు ఆలోచలకు అంతరాయం కలిగిస్తూ రాత్రి పదకొండుగంటలకి కాలింగ్ బెల్ మోగింది.

భార్య లేచి తలుపు తీసేసరికి అలసిపోయి లోపలికొచ్చిన కొడుకూ కోడల్ని చూసి ఏం మాట్లాడకుండా మౌనంగా బాల్కనీలోనే కూర్చున్నాడు.

భోజనం చేస్తూ "అమ్మా! నాన్న పడుకున్నారా?'' కొడుకు అడిగాడు.

"నిద్ర పట్టడంలేదని బాల్కనీలో కూర్చున్నట్టున్నారు'' అని చెప్పింది.

భోజనం చేసి తండ్రి దగ్గరకు వెళ్లి "నాన్నా! ఫ్లైట్ టిక్కెట్స్ తెచ్చాను. మీరు చెప్పిన తేదీల్లోనే దొరికాయి.''

"వద్దు రవీ క్యాన్సిల్ చేయి''

"అలిగారా? లేకపోతే మామయ్యకి చెప్పి ఊళ్లో స్థలం అమ్మించేసారా?''

"లేదురా. మేం వెళ్లడంలేదు. ఆవేశంలో ఏదో అనుకున్నానుగానీ ఆలోచిస్తే అనవసరమన్పించింది.''

"ఏదో ఆఫీసుకు వెళ్లే హడావుడిలో అనుకున్నాం. దానికే...''

"కాదురా... నా కళ్లు, మనసు తెరిపించారు''

"టిక్కెట్స్ తెచ్చాంకదా. ఈసారికి వెళ్లిరండి''

"వద్దురా... ఈ డబ్బుతో...'' అని సుబ్బారావు ఆగిపోయాడు.

"చెప్పండి''

సాయంత్రం తనకి కాలు స్లిప్పయిన సంగతి, వంశీ క్లినిక్‌లో చూసిన శంకరం మాస్టారు గురించి, ఆయన కొడుకు పరిస్థితి చెప్పి "మీ ఇద్దరికీ అభ్యంతరం లేకపోతే...ఈ డబ్బు...''

★★★

మర్నాడు సాయంత్రం వంశీ ఛాంబర్‌లోకి వచ్చిన భాస్కర్ అక్కడ సుబ్బారావును, అతని పక్కన మరో వ్యక్తిని చూసి-

"బయట వెయిట్ చేస్తాను'' అని వెళ్లబోతుంటే-

"పర్లేదురా. సుబ్బారావుగార్ని నిన్న చూసావుగా. ఇతను వాళ్లబ్బాయి రవి'' అని పరిచయం చేసాడు.

ప్యాంటు, షర్టులో, నుదుటన బొట్టుతో వయసు తెచ్చిన హుందాతనం ఉట్టిపడేలా కనిపిస్తున్న సుబ్బారావుని ఆశ్చర్యంగా చూస్తున్న భాస్కర్‌తో-

"సుబ్బారావుగారు తన అమెరికా ట్రిప్పు క్యాన్సిల్ చేసుకున్నారు. ఆ డబ్బుకి ఇంకొంత కలిపి రెండు లక్షలు శంకరం మాస్టారుగారి అబ్బాయి సర్జరీ కోసం ఇచ్చారు. ఇదిగో చెక్కు'' అని చూపించాడు.

"నేను కూడా ఎనభైవేలు అతని ఆపరేషన్ కోసం ఇద్దామని తీసుకువచ్చాను'' అని భాస్కర్ చెక్ ఇస్తుంటే ఈసారి ఆశ్చర్యపోవడం వంశీ వంతయింది.

"ఇంత డబ్బు?''

"మృదుల ఇంజనీరింగ్ సీట్ కోసమని ఉంచాను. మెరిట్‌లోనే సీటు వచ్చింది. ఇప్పుడు ఈ డబ్బు ఆ అబ్బాయి ఆపరేషన్‌కి ఉపయోగపడతాయని...'' అన్నాడు భాస్కర్.

"మరో రెండురోజుల్లో ఫ్రెండ్స్ ద్వారా ఇంకొంత ఫండ్ కలెక్ట్ చేసిస్తాను'' అన్నాడు రవి.

"థాంక్యూ... మరి నా వంతుగా నేనూ...'' అని డ్రాలో చెక్‌బుక్ తీసాడు వంశీ.

★★★

అరవైల్లో ఇరవైలా ప్రవర్తిస్తే ఎంత ఎబ్బెట్టుగా ఉంటుందో ఆలస్యంగానైనా అనుభవపూర్వకంగా తెల్సుకున్న సుబ్బారావులో కలిగిన పరివర్తన అతనిలో స్వార్థాన్ని బయటకు నెట్టి నిద్రపోతున్న మానవత్వాన్ని మేల్కొలిపింది.

తన దగ్గర అదనంగా ఉన్న డబ్బు ఆపదలో వున్న వాళ్లకి ఉపయోగపడాలని మంచి మనసుతో ముందుకొచ్చాడు భాస్కర్.

పవిత్ర వైద్య వృత్తిని వ్యాపారంగా మార్చి డబ్బు కోసం శవాలకి సైతం వైద్యం చేస్తూ రోగుల్ని దేవుళ్లలా దీవించాల్సిన డాక్టర్లు ఈవిధంగా చేస్తున్న ఈ రోజుల్లో...

"భగవంతుడా! ఇతరుల అనారోగ్య పరిస్థితిపై నా వృత్తి, భుక్తి, అభివృద్ధి ఆధారపడి ఉండడం నాకు విచారకరం. అయితే వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే బృహత్కరమైన అవకాశాన్ని నాకు ప్రసాదించావు. ఇది నువ్వు నాపై ఉంచిన బాధ్యతగా స్వీకరించాను. ఈ బాధ్యతను పరిపూర్ణంగా నిర్వర్తించగల మానవత్వాన్ని, మనోశక్తిని నాకు ప్రసాదించు'' అని తనవద్దకు వచ్చే వాళ్లందరికీ కనిపించేటట్టు రాయించిన పై మాటలు డాక్టర్ వంశీలోని మానవత్వానికి అద్దం పడతాయి.

అందుకే మనిషిగా స్పందించి ఆర్థికంగా, మానవత్వమున్న వైద్యుడిగా బాధ్యత వహించి శంకరం మాస్టారి అబ్బాయి ఆపరేషన్‌కి పూనుకున్నాడు.

డబ్బు విలువ తెల్సు కాబట్టి తానే కాకుండా తనలాంటి వాళ్లతో సహాయం చేయించి ఆపరేషన్‌కి అవసరమైన డబ్బు సమకూర్చడంలో ఎంతో తోడ్పడ్డాడు రవి.

ఇలాంటి వ్యక్తులు కొంతమంది అయినా సమాజంలో ఉండబట్టే విలువలు కొన్నయినా విలువలతో సంచరిస్తున్నాయి.

వీళ్ల నలుగురూ చేతులు కలిపి మరణంతో పోరాడుతున్న ఇరవై యేళ్ల మేధావిని బ్రతికించాలని... నమ్మకంతో, మనస్ఫూర్తిగా 'ఆయుష్మాన్భవ' అని దీవించి ఆపరేషన్ థియేటర్‌లోకి పంపారు.

హోప్ ఫర్ ది బెస్ట్!

★



## మరచిపోలేని సంవత్సరం!

2010 సంవత్సరం సంగీత దర్శకుడు చక్రికి మరచిపోలేని విజయాలను అందించింది. సూపర్‌డూపర్ హిట్ అయిన 'సింహ' చిత్రంలోని పాటలు అటు క్లాస్‌ను, ఇటు మాస్‌ను సమాన స్థాయిలో ఆకట్టుకున్నాయి. ఈ విజయానందం అనుభవిస్తున్న సమయంలోనే 'గోలీమార్' చిత్రం ద్వారా మరో విజయం చక్రిని ఆనందంతో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. 'నా ఆనందం ఏ విధంగా తెలియజెప్పాలో నాకు అర్థం కావడంలేదు. 'సింహ' చిత్రానికి బాలకృష్ణ ఇచ్చిన ప్రోత్సాహం నేను జీవితంలో మరచిపోలేను' అంటూ తన ఆనందాన్ని వ్యక్తపరిచాడు చక్రి.

